

# ప్రభుత్వ పథకాలు

## 2011 - 2012

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



## విజయసూచిక


- రాజీవ్ యువ కిరణాలు 05
- 1.16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు 06
- రూపాయి కిలో బియ్యం 06
- ఇందిర జలప్రభ 07
- రచ్చబండ 08
- స్త్రీనిధి 09
- మహిళలకు వడ్డీలేని రుణం 10
- రైతులకు వడ్డీలేని పంట రుణం 11
- మీ సేవ 12
- కౌలు రైతు చట్టం 13
- ధరల నియంత్రణకు పర్యవేక్షణ కమిటీ 13
- స్టేట్ మిల్క్ మిషన్ 14
- విద్య 14
- ఉచిత విద్యుత్తు 15
- జలయజ్ఞం 16
- రాజీవ్ ఆరోగ్యశ్రీ 16
- పింఛన్లు 17
- ఉపకార వేతనాలు 17
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 18
- ఇందిరమ్మ ఇళ్ళు 19

# ప్రగతి యాత్రలో ప్రతి మైలురాయి ప్రయాణానికి కొత్త ఆరంభమే !

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని నడిపే బాధ్యత మాకు లభించినప్పుడు ఒక ప్రతిజ్ఞ చేశాం. మేము వేసే ప్రతి అడుగు, తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజల జీవితాలని తాకాలని సంకల్పం చేసుకున్నాం. మేము ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యలను తెలుసుకోవాలనీ, పరిష్కరించాలనీ, వారి మధ్యనే ఉండి, వారితో కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని నిశ్చయించుకున్నాం.

ఇప్పటివరకూ సాగిన ప్రగతి యాత్ర కేవలం, ఆరంభం మాత్రమే !

రచ్చబండ-I విజయవంతంగా ముగిసింది. కారణం, అది ఉద్దేశించిన ప్రజలకు ప్రయోజనం చేకూరింది. ఇది లబ్ధిదారులే స్వయంగా చెబుతున్న మాట. ఈ కొద్ది నెలలలోనే 6 లక్షల రేషన్ కార్డులు, 3 లక్షల పింఛనులు, 4.7 లక్షల ఇళ్ళు మంజూరు చేసిన ఘనత సాధించింది ఈ ప్రభుత్వం.

ఈ అంకెలకి అర్థం ఏమిటి ?

దీనికి అర్థం మా కృషి ఫలిస్తున్నదని. ప్రజల ముఖాలలోని సంతోషాలు కూడా అదే స్పష్టం చేస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో రచ్చబండ-II కార్యక్రమాన్ని ప్రారంభించాం. దీనిలో భాగంగా 24 లక్షల రేషన్ కార్డులు, 5 లక్షల పింఛనులు, 6 లక్షల ఇళ్ళు మంజూరు చేశాం. ఫలితంగా 35 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరింది.

ఈ ఫలితాలు పునాదిగా పలు అభివృద్ధి కార్యక్రమాలు, కొత్త పథకాలూ రూపొందించాం.

- రు. కిలో బియ్యం, అందరికీ కడుపునిండా అన్నం అనే మహత్తర, మానవీయ ఆశయంతో ప్రజలందరూ నిశ్చింతగా రాష్ట్రనిర్మాణంలో పాలు పంచుకొనే వీలు కల్పించాం
- 10 లక్షల ఎకరాల ఎస్.సి., ఎస్.టి. బీడు భూములను సాగుభూములుగా మార్చే ఇందిర జలప్రభ.
- యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించే రాజీవ్ యువకిరణాలు.
- రైతులు సంతోషంగా పంటలు పండించి లబ్ధి పొందేందుకు వీలుగా వడ్డీలేని పంటరుణాలు.
- అత్యవసర పరిస్థితులలో ఆసరాగా నిలిచి మహిళల ప్రత్యేక అవసరాలను తీర్చే స్త్రీనిధి.
- రైతు మహిళా సదస్సులు, రైతులకు మహిళలకు అనేక ప్రయోజనా నందిస్తూ
- సాంకేతిక పరిజ్ఞానంతో మరింత వేగంగా, సులభంగా ప్రభుత్వ సేవలు అందించే 'మీ సేవ'.

మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సాధించిన ఫలితాలనీ, ప్రయోజనాలనీ ఈ పేజీలో ఉన్నది ఉన్నట్టు చూడండి. ఒక్కమాటలో చెప్పాలంటే, అంకెలలో, సంకెలలో అందరికీ అర్థమయ్యే పట్టికలో అద్దంలో చూపినట్టు చూసుకోండి! ప్రజల ముఖాలలో వెల్లివిరుస్తున్న సంతోషాన్నీ, సంతృప్తినీ పుటలనిండా పరుచుకున్న ఇంద్రధనుసు రంగులలో దర్శించండి!

## రాజీవ్ యువ కిరణాలు ముఖ్యాంశాలు:

- 3 సంవత్సరాలలో 15 లక్షల మందికి ప్రైవేట్ ఉద్యోగాలను కల్పించే లక్ష్యం
- సరియైన ఉద్యోగ సంబంధిత శిక్షణనిచ్చి ఉపాధి అవకాశాలను కల్పించడం
- ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా రాజీవ్ ఎడ్యుకేషన్ ఎంప్లాయ్‌మెంట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ REECAP ఏర్పాటు
- REECAP లో 9 మంది మంత్రులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, 9 మంది ముఖ్య కార్యదర్శులు, పరిశ్రమ, సేవా, విద్యా రంగాలకు చెందిన 10 మంది ప్రతినిధులు ఉంటారు
- గ్రామీణ, పట్టణ ప్రాంతాలు, వికలాంగులు, మైనారిటీలు, జంటనగరాల పైన ప్రత్యేక దృష్టి
- ప్రథమ REECAP సమావేశం 21-11-11 రోజున సచివాలయంలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగింది. పరిశ్రమ రంగానికి చెందిన ప్రముఖులందరు పాల్గొన్నారు

| అంశం | లబ్ధిదారులు | మొత్తం |
|---|---|---|
| రాజీవ్ యువ కిరణాలు | 15 లక్షల మంది (యువతకు ఉద్యోగాలు) | రు.1,500 కోట్లు |

## 1.16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు

### ప్రభుత్వ ఉద్యోగ జాతర ముఖ్యాంశాలు:

- జనవరి 2012 లోపు 1.16 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల ప్రకటన
- ప్రభుత్వ నియామక సంస్థలైన APPSC, DSC, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ నోడల్ ఏజన్సీలుగా వ్యవహరిస్తాయి.

| అంశం | లబ్ధిదారులు |
|---|---|
| ప్రభుత్వ ఉద్యోగాలు | 1.16 లక్షలు |

## రూపాయి కిలో బియ్యం

### రూపాయి కిలో బియ్యం ముఖ్యాంశాలు:

- ముఖ్యమంత్రి కొత్తగా ప్రవేశపెట్టిన రూపాయికే ఒక కిలో సబ్సిడీ బియ్యం పథకం రాష్ట్రంలో 2.25 కోట్ల కుటుంబాలకు, 7.5 కోట్ల ప్రజలకు ప్రయోజనకరం
- రాష్ట్రంలో బియ్యం వినియోగం 3.3 లక్షల మెట్రిక్ టన్నులు
- తెల్ల రేషన్ కార్డులువున్న 2.25 కోట్ల మందికి ప్రయోజనం
- వ్యయం రు.2,600 కోట్లు

| అంశం | తెల్ల రేషన్ కార్డులు | లబ్ధిదారులు | వ్యయం |
|---|---|---|---|
| రూపాయి కిలో బియ్యం | 2.01 కోట్లు | 6.8 కోట్లు | |
| | 24 లక్షలు (రచ్చబండ-IIలోపంపిణీ చేసినవి) | 70 లక్షలు | |
| మొత్తం | 2.25 కోట్లు | 7.50 కోట్లు | 2,600 కోట్లు |

## ఇందిర జలప్రభ

## ఇందిర జలప్రభ ముఖ్యాంశాలు:

- ఎస్.సి., ఎస్.టి లకు చెందిన 10 లక్షల ఎకరాల బీడు భూములకి సాగు నీరు లక్ష్యంగా అక్టోబర్ 2, 2011 ఇందిర జల ప్రభ పథకం ప్రారంభం
- దారిద్ర్య రేఖకు దిగువనవున్న 6 లక్షల కుటుంబాల అభివృద్ధి కోసం రు.1,838 కోట్ల వ్యయం
- 22 జిల్లాలలోని 10 లక్షల ఎకరాల పేదరైతుల బీడు భూములను పచ్చటి పంట పొలాలుగా మార్చే లక్ష్యం
- సాగులోకి వచ్చే 10 లక్షల ఎకరాల బీడు భూములలో 5.38 లక్షల ఎకరాలు తెలంగాణలోనివి, 1.89 లక్షల ఎకరాలు రాయలసీమలో, 2.73 లక్షల ఎకరాలు కోస్తాంధ్రలో
- 22 జిల్లాలు, 895 మండలాలు, 16,472 గ్రామాలు, 38,000 బ్లాకుల్లో జలప్రభ కార్యక్రమాలు

| అంశం | లబ్ధిదారులు | మొత్తం |
| --- | --- | --- |
| ఇందిర జలప్రభ | 6 లక్షల ఎస్.సి., ఎస్.టి కుటుంబాలు (1 లక్ష బోరుబావులు,10 లక్షల ఎకరాలు) | రు.1,800 కోట్లు |

## రచ్చబండ-II ముఖ్యాంశాలు:

**రచ్చబండ-11**

- లబ్ధి పొందిన కుటుంబాలు: 35 లక్షలు
- రు.210 కోట్ల వ్యయంతో 24 లక్షలకు పైగా రేషన్ కార్డులు
- నవంబరు 2011 నుండి 2.25 కోట్ల మంది తెల్ల రేషన్ కార్డుదారులకు కిలో రూపాయి బియ్యం
- రు.140 కోట్ల వ్యయంతో 5 లక్షల పింఛనులు
- రు.3,150 కోట్ల వ్యయంతో 6 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు

| అంశం | లబ్ధిదారులు రచ్చబండ-1 | లబ్ధిదారులు రచ్చబండ-11 | మొత్తం లబ్ధిదారులు |
| --- | --- | --- | --- |
| రేషన్ కార్డులు | 6 లక్షలు | 24 లక్షలు | 30 లక్షలు |

| పింఛనులు | 3 లక్షలు | 5 లక్షలు | 8 లక్షలు |
|---|---|---|---|
| ఇళ్ళు | 4.7 లక్షలు | 6 లక్షలు | 10.7 లక్షలు |
| మొత్తం | | | 49 లక్షలు |

## స్త్రీనిధి

### స్త్రీనిధి ముఖ్యాంశాలు:

- గ్రామీణ మహిళలకు ఆర్థికస్వావలంబన కలిగించడమే లక్ష్యం, అధిక వడ్డీతో రుణాలిచ్చే అనధికారిక వడ్డీ వ్యాపారులనుండి రక్షణ
- అత్యవసర, విశిష్ట అవసరాలకు మాత్రమే రుణాలు
- రు.15,000 రుణాన్ని 24 నెలల సులభ వాయిదాలలో తిరిగి చెల్లించే సౌకర్యం
- రు.1,000 కోట్ల మూలధనంతో మహిళల ప్రత్యేక బ్యాంకు ఏర్పాటు

| అంశం | లబ్ధిదారులు | మొత్తం |
|---|---|---|
| స్త్రీ నిధి (మహిళా బ్యాంకు) | 1.38 కోట్ల స్త్రీలు | రు.1,000 కోట్లు |

## మహిళలకు వడ్డీలేని రుణాలు - ముఖ్యాంశాలు:

- స్వయం సహాయక బృందాలకు వడ్డీలేని రుణాలు ఇవ్వడానికి ఏటా రు.1,400 కోట్ల వ్యయం
- 2011-12లో స్వయం సహాయక బృందాలకు వివిధ బ్యాంకుల నుండి రు.10,000 కోట్ల వరకు రుణాలు అందించే లక్ష్యం
- డిసెంబర్ 2010 నుండి పావలావడ్డీ పథకం కోసం రు. 873 కోట్ల వరకు సబ్సిడీ చెల్లింపు
- 10 లక్షల స్వయం సహాయక బృందాలకు అత్యవసర స్థితులలో రుణాల పంపిణీ కోసం
  రు.1,000 కోట్ల వ్యయంతో "స్త్రీ నిధి" ఏర్పాటు
- మహిళా సంఘాల సమావేశాల కోసం రు.280 కోట్ల వ్యయంతో జరుగుతున్న 1,097 "స్త్రీ శక్తి" భవనాల నిర్మాణం
- రైతుల నుండి 21 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రు.2,100 కోట్ల వ్యయంతో కొనుగోలు చేయడం ద్వారా మహిళా సంఘాలు రు.42 కోట్ల కమీషన్ సంపాదించాయి
- గ్రామ సమాఖ్యల ద్వారా 4,284 పోషకాహార కేంద్రాలు, బాల్వాడి కేంద్రాలు ప్రారంభం. త్వరలో
  ఎస్.సి., ఎస్.టి గ్రామాలకు విస్తరణ..
- మండల సమాఖ్యల మార్గదర్శకత్వంలో 210 పాల శీతలీకరణ కేంద్రాల నిర్వహణ

| అంశం | లబ్ధిదారులు | మొత్తం |
|---|---|---|
| మహిళలకు సున్నా వడ్డీ రుణాలు | 1.38 కోట్ల మహిళలు | రు.1,400 కోట్లు |

## వడ్డీలేని పంట రుణం

## వడ్డీలేని పంట రుణం ముఖ్యాంశాలు:

- రుణాలను సకాలంలో చెల్లించే రైతులకు వడ్డీలేని రుణ సౌకర్యం
- 95 లక్షల మంది రైతులకి ప్రయోజనం
- దేశంలోనే ప్రప్రథమంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
- రు.1 లక్ష వరకు వడ్డీలేని పంట రుణాలు
- లక్ష పైనా, 3 లక్షల వరకు రుణాలకు కేవలం 25 పైసల నామమాత్రపు వడ్డీ
- సమయానికి రుణాలు తిరిగి చెల్లించే రైతులకు గొప్ప వరం
- రబీ 2011 నుండి అమలులో
- ఏటా రు.1,000 కోట్ల సబ్సిడీ

| అంశం | లబ్ధిదారులు | మొత్తం |
|---|---|---|
| రైతులకు సున్నా వడ్డీ రుణాలు | 95 లక్షలు ( రైతులకు 1 లక్ష వరకు రుణాలు) | రు.1,000 కోట్లు |

## మీసేవ ముఖ్యాంశాలు:

- చిత్తూరు, ఖమ్మం, కృష్ణా జిల్లాలలో ప్రయోగాత్మకంగా ఇప్పటికే ప్రారంభం
- భూమి పత్రాలు, గ్రామ పట్టాలు, గృహ, ఆదాయ, జనన మరణాల ధ్రువీకరణ పత్రాలు సులభంగా పొందడానికి సమగ్రమైన వెబ్ ఆధారిత సేవలు
- నైపుణ్యత, పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రోత్సాహం
- నిముషాల్లో ధ్రువీకరణ పత్రాలు మీ చేతికి
- మార్చి వరకు 20 నుండి 25 సేవలు లభ్యం, 2012లో 50 సేవలకు పెంపు
- రైతు సహాయార్థం ఐ.టి. కియోస్క్‌లు ఏర్పాటు
- ప్రభుత్వ సేవల వ్యవస్థలో ఇదొక విప్లవాత్మకమైన పరిణామం
- 'మీ సేవ' జారీ చేసే ధ్రువపత్రాలు, ఆన్‌లైన్‌లో సరిచూసుకోవచ్చు, కనుక సురక్షితమైనవి
- దశలవారీగా మరిన్ని సేవలతో ఇతర జిల్లాలకు విస్తరణ

## కౌలు రైతు చట్టం ముఖ్యాంశాలు:

- దేశంలో కౌలు రైతులకు రుణాలు, ఇతర ప్రభుత్వ సహకారాలను అందించే చట్టాన్ని చేసిన మొట్ట మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్
- 26 లక్షలకు పైగా రైతులకు ప్రయోజనం
- ప్రయోజనాలు పొందడానికి వీలుగా 5.8 లక్షల మంది కౌలు రైతులకు ప్రత్యేక కార్డులు మంజూరు

# ధరల నియంత్రణకు పర్యవేక్షణ కమిటీ

## ధరల నియంత్రణకు పర్యవేక్షణ కమిటీ ముఖ్యాంశాలు:

- నిత్యవసరాల ధరల నియంత్రణ కోసం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో, సంబంధిత కార్యదర్శులతో కూడిన పర్యవేక్షణ కమిటీ
- కమిటీ పక్షం రోజులకొకసారి సమీక్ష జరిపి తగు చర్యలు తీసుకుంటుంది, సంబంధిత మంత్రుల బృందానికి నివేదిక సమర్పిస్తుంది.
- అక్రమ నిల్వలను, నల్ల వ్యాపారాన్ని నిరోధించడం మీద ప్రత్యేక దృష్టి.

## స్టేట్ మిల్క్ మిషన్

### స్టేట్ మిల్క్ మిషన్ ముఖ్యాంశాలు:

- రాష్ట్ర ప్రభుత్వం పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు రు.6,000 కోట్ల వ్యయంతో స్టేట్ మిల్క్ మిషన్‌ను చేపట్టింది
- సరియైన మార్గాలలో పాల ఉత్పత్తి పెంచే లక్ష్యం
- ఇప్పుడు రాష్ట్రంలో రోజువారీ పాల ఉత్పత్తి 496.31 లక్షల లీటర్లకు చేరింది.

| అంశం | లబ్ధిదారులు | మొత్తం |
|---|---|---|
| స్టేట్ మిల్క్ మిషన్ | 25 లక్షలు | రు.6,000 కోట్లు |

## విద్య

### విద్యాభివృద్ధి ముఖ్యాంశాలు:

- విద్య ఉజ్వల భవిష్యత్తుకి దారి చూపుతుంది, ప్రాథమిక విద్యాభ్యాసం పిల్లల రాజ్యాంగ హక్కు.
- జూన్ 2011- విద్యా పక్షోత్సవాలను హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి స్వయంగా ప్రారంభించారు
- ముఖ్య ఉద్దేశం: పిల్లలను పాఠశాలలో చేర్చుకోవడం, విద్యాభ్యాసం

కొనసాగేట్టు చూడడం, అక్షరాస్యత పెంచుతూ నాణ్యమైన విద్యను అందించడం

- సంవత్సరానికి రు.3,500 కోట్ల వ్యయంతో, వివిధ స్థాయిలలో 27 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్
- ఈ సంవత్సరంలో (2008-11 కాలానికి) రు.5,260 కోట్ల స్కాలర్‌షిప్ బకాయిల చెల్లింపు
- మోడెల్ స్కూల్స్, తరగతి గదులు, హాస్టల్ భవనాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు మొదలైన మౌలిక సదుపాయాల కోసం రు.4,500 కోట్లతో అభివృద్ధి పనులు
- ఉన్నత ప్రమాణాలు గల విద్య అందించేందుకు 30,000 మంది టీచర్లు, స్కూల్ అసిస్టెంట్‌లు, పండితుల నియామకం.

## ఉచిత విద్యుత్తు

### ఉచిత విద్యుత్తు ముఖ్యాంశాలు:

- వ్యవసాయ రంగానికి అవసరమైన ఉచిత విద్యుత్‌ను అందించటంలో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది.
- రైతులకు 28 లక్షల కనెక్షన్లను ప్రభుత్వం మంజూరు చేసింది.
- ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం రూ. 5200 కోట్ల రూపాయలను సబ్సిడీగా భరిస్తోంది. అంతేకాక రైతులకు రూ. 1250 కోట్ల మేరకు విద్యుత్ బకాయిలను మాఫీ చేసింది.

## జలయజ్ఞం ముఖ్యాంశాలు:

- వృధాగా సముద్రం పాలవుతున్న 1022 టిఎంసిల నీటిని వినియోగంలోకి తీసుకుని రావాలనే సత్సంకల్పం విజయవంతంగా కొనసాగుతోంది.
- సుమారు కోటి ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో రూ. 1,86,058 కోట్లు ఖర్చు కాగల 86 సాగునీటి ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టింది.
- ఈ ప్రాజెక్టుల్లో 12 ప్రాజెక్టులు పూర్తయ్యాయి.
- 31.05.2011 నాటికి భారీ మరియు మధ్యతరహా ప్రాజెక్టుల కింద 20 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ సామర్థ్యం లభ్యమైంది.
- వచ్చే మూడేళ్లల్లో 48 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి 30 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించేందుకు కృషి జరుగుతోంది.



## రాజీవ్ ఆరోగ్యశ్రీ ముఖ్యాంశాలు:

- మానవతా దృక్పథంతో ఏర్పాటైన ఈ పథకం విజయవంతంగా అమలవుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఓ ప్రధాన పాత్రను పోషిస్తున్నది.

- రాష్ట్ర జనాభాలో 85 శాతం మందికి ఈ పథకం వర్తిస్తుంది.
- రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 942 వ్యాధులకు ఉచిత చికిత్స లభిస్తుంది. 11 లక్షల సర్జరీలు జరిగాయి.
- ఒక్క ఫోన్‌కాల్‌తో పట్టణ, గ్రామీణ ప్రజలకు 108,104 సంచార వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి.

## పింఛన్లు

### పింఛన్ల ముఖ్యాంశాలు:

- నిరుపేదలకు, వృద్ధులకు ప్రభుత్వం నెలనెలా క్రమం తప్పక ఇస్తున్న పింఛన్లు వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి.
- ఈ పథకం కింద 2011-12 సంవత్సరంలో రూ. 2,100 కోట్లు వెచ్చించగా, 73 లక్షల మంది లబ్ది పొందారు.

## ఉపకార వేతనాలు

### ఉపకార వేతనాలు ముఖ్యాంశాలు:

- ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే పేద, మధ్య తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు చెల్లిస్తోంది.
- ఈ పథకం వల్ల ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఇబిసి విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించాలనే కల వాస్తవ రూపం దాల్చింది.

- ఈ పథకం కింద ఒకేసారి రూ. 4000 కోట్లను ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి చొరవతో విడుదల చేశారు.
- ఎస్‌సి, ఎస్‌టి, హాస్టల్ విద్యార్థులకు, డేస్కాలర్లకు ఉపకార వేతనాల ను గణనీయంగా పెంచారు.

## జాతీయ గ్రామీణాభివృద్ధి హామీ పథకం

### జాతీయ గ్రామీణాభివృద్ధి హామీ పథకం ముఖ్యాంశాలు :

- రాష్ట్రంలో ఉపాధిహామీ పథకం అమలు ఇతర రాష్ట్రాల కంటే ఎంతో ముందంజలో ఉంది.
- గత ఏడాది (2011-12) ఈ పథకం కింద రాష్ట్రంలో 1.24 కోట్ల జాబ్ కార్డులు జారీ అయ్యాయి.
- 2011-12లో ప్రభుత్వం దీని కింద రూ. 4329 కోట్లు వెచ్చించింది.
- ఇప్పటి వరకు రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 20,068 కోట్లు వ్యయం చేశారు.

## ఇందిరమ్మ పథకం ముఖ్యాంశాలు:

- పూరి గుడిసెలలో నివశిస్తున్న పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలన్న సత్సంకల్పంతో ఇందిరమ్మ (Integrated Novel Development in Rural Areas and Model Municipal Areas) పథకాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారు.
- 64 లక్షల ఇళ్లను ఈ పథకం కింద నిర్మించాలనే బృహత్ సంకల్పన్ని నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.
- 2004 నుంచి ఇప్పటివరకు 58.46 లక్షల ఇళ్లను రూ. 18,275.19 కోట్ల వ్యయంతో నిరుపేదలకు నిర్మించి ఇవ్వటం జరిగింది.
- 2011-12లో ఈ పథకం కింద రూ. 2313.32 కోట్లు వెచ్చించారు.

రాజీవ్ యువ కిరణాలు
అవధులు లేని అవకాశాలు

1,16,000
ప్రభుత్వ ఉద్యోగ జాతర
యువతకు కొత్త ఆసరా

కిలో బియ్యం
అందరికీ కడుపునిండా అన్నం

స్త్రీనిధి
పేద మహిళల పెన్నిధి

రచ్చబండ
నిరుపేదలకు సంక్షేమ ఫలాలు




ఇందిర జలప్రభ

మీ సేవ
సులభంగా, వేగంగా

ఇందిరా క్రాంతి పథం
వడ్డీలేని రుణం
1.38 కోట్ల మహిళలకు అద్భుతమైన వరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వడ్డీలేని పంట రుణం
రైతు సంక్షేమం కోసం

ప్రచురణ: కమీషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, హైదరాబాద్. Printed at: Caxton Offset, Hyderabad. Apr, 2012.